క్లుప్తంగా

' తప్పెటగుళ్లు మా గుండె చప్పుడు'


తప్పెటగుళ్లు కళాకారుల ప్రదర్శన

సీతంపేట: అంతరించి పోతున్న తప్పెటగుళ్ల కళను భావితరాలు ఆదరించేలా లఘు చిత్రాన్ని నిర్మించి ప్రోత్సహించడం అభినంద నీయని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనా రాయణ అన్నారు. డ్రీమ్ షెల్టర్స్ కోళా రవి శం కరరావు నిర్మించిన ' తప్పెటగుళ్లు మా గుండె చప్పుడు' లఘు చిత్రాన్ని ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు కళపై అవగాహన కలిగేలా మం చి ఇతివృత్తంతో 20 నిమిషాల నిడివిగల లఘు చిత్రం నిర్మించిన కోలా రవిశంకర్‌ను అభినం దించారు. ఈ సందర్భంగా ఆర్లి తప్పెటగుళ్ల కళ కారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్ర మంలో పౌర గ్రంథాలయం అధ్యక్షుడు ఎస్.వి జయ్‌కుమార్, దర్శకుడు పి.సి.ఆదిత్య, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

7న చలో హైదరాబాద్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు

సీతంపేట: ఎస్సీ వర్గీకరణ చేయాలనే డిమాం డ్‌తో ఈనెల7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఎమ్మార్పీస్ జాతీయ అధ్య క్షుడు మున్నంగి నాగరాజు కోరారు. ద్వారకాన గర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం దీనికి సంబంధించిన ప్రచార పోస్టర్లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి రాష్ట్రాలు వర్గీకరణ చేయాల్సి ఉం దన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చివరి దశకు వచ్చిందని, వేయి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమం ద్వారా వర్గీకరణ సాధించి తీరుతామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీస్ అధ్యక్షుడు అంజూరి దీపక్, ఎంఎస్‌పీ అధ్య క్షుడు కింతాడ రాజశేఖర్, ఎంఈఎఫ్ అధ్యక్షుడు అత్తోట రవికుమార్, బోనెల లక్ష్మణరావు, ఉప్ప లపాటి దానమయ్య, తొత్తరమూడి శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే గుర్తింపు కార్డులు రద్దు

ఆరిలోవ: రైతు బజార్లలో వ్యాపారులు, డ్వాక్రా మహిళలు, రైతులు నిబంధనలు పాటించక పోతే గుర్తింపు కార్డులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ శాఖాధికారి షేక్ యాసిన్ హెచ్చరించారు. ఎంవీపీ రైతు బజార్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఇక్కడ స్టాళ్లు, వాటి వద్ద కాయగూరల ధరల బోర్డులను పరిశీలించారు. అనంతరం రైతుల వద్ద రోజులో విక్రయించగా మిగిలిన కూరగాయలు పాడవకుండా భద్రపరుచుకోవ డానికి అందుబాటులోకి తీసుకువచ్చిన సబ్జీ కూలర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన రైతులు, వ్యాపారులు, డ్వాక్రా మహిళ లతో సమావేశం నిర్వహించారు. సబ్జీ కూలర్‌ను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటలోపు ఎవరూ బయటి వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులకు ఎక్కువ మొత్తంలో కాయగూరలు విక్రయించ కూడదని తెలిపారు. అలాంటి వారిపై వినియో దారుల నుంచి ఫిర్యాదులు వచ్చినా, రైతు బజార్ సిబ్బంది గుర్తించినా గుర్తింపు కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు బజార్ ఈవో కె.వరహాలు, సహాయకుడు జి.కనకరాజు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

5న భారీ కార్మిక ప్రదర్శన



వివరాలు వెల్లడిస్తున్న సీఐటీయూ నాయకులు

అల్లిపురం: కార్మిక, రైతుల, ప్రజా వ్యతిరేక విధానాల రద్దు, లేబర్ కోడ్స్ రద్దుకు ఈనెల 5న దేశవ్యాప్తంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు చేపట్ట నున్నట్లు సీఐటీయూ విశాఖ జిల్లా కమిటీ తెలి పింది. జిల్లాలో కార్మికులు భారీగా హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జగదాంబ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ విశాఖ జిల్లా ప్రధాన కార్య దర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఎస్.జ్యోతీశ్వరరావు, జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ సీనియర్ ప్రధాన కార్యదర్శి వరకుటి రాజు, జి.అప్పలరాజు పాల్గొని వివరాలు వెల్లడించారు.

నాటి ప్రతిపాదన... నేటి వెలుగు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంజూరు

ఎన్నికలు రావడంతో నిలిచిన పనులు

ఎట్టకేలకు కొండవాలు ప్రాంతాల్లో వీధిలైట్లు

ఇబ్బందులు తొలగాయని ప్రజల హర్షం


వరాహగిరికాలనీ-2లో వెలుగుతున్న లైట్లు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు పరిధిలోని వరాహగిరికాల నీ, సత్యసాయినగర్, సింహగిరికాలనీల్లోని కొండవాలు ప్రాంతాల్లో వందలాది కుటుంబాలు, వేలాది ప్రజలు నివసిస్తున్నారు. వీరంతా కనీసం వీధిలైట్లు, సరైన డ్రైనేజీలు, రోడ్ల సదుపాయాలు లేక ఇబ్బంది పడేవారు. ఈ ప్రాంతాల్లో స్తంభాలతో పాటు వీధి లైట్ల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. ఇంతలో ఎన్నికలు రావడంతో పనులు నిలిచి పోయాయి. ఆ పనులను ఇటీవల పూర్తి చేశారు. ఆ పోల్స్‌పై స్ట్రీట్‌లైట్స్ కూడా అమర్చడంతో కొండవాలు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో చీకటిపడితే ప్రమాదకరంగా, భయంకరంగా ఉండేది. విషసర్పాలు, పాములు, ప్రమాదకర కీటకాలతో భయం భయంగా గడిపేవారు. ఇప్పుడు రోడ్ల వెంబడి నూతన పోల్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన లైట్స్ కూడా వేయ డంతో ఏ సమయంలోనైనా భయం లేకుండా తిరగడానికి వీలు కలుగుతుంది.

కొండవాలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసింది. మెట్ల మార్గాలు, మంచినీటి పైప్‌లైన్లు వేసింది. విద్యుత్ లైన్లతో పాటు వీధిలైట్లు వేయించింది. కొన్నిచోట్ల అనుమతులు మంజూరై పనులు ప్రారంభమయ్యే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. దానిలో భాగంగా 45వ వార్డులోని కొండవాలు ప్రాంతాల్లో వీధిలైట్ల పనులు ఆగిపోయాయి. ఎట్టకేలకు పనులు ప్రారంభించి లైట్లు వేయడంతో తమకు చీకటి బాధలు తొలగాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


లైట్లు వెలగడంతో కనిపిస్తున్న కొండపైకి వెళ్లే దారి

భయం పోయింది

రాత్రయితే ఈ మార్గంలో నడిచేందుకు చాలా ఇబ్బందులు పడేవాళ్లం. సరైన లైట్స్ లేక, పాములు, విష కీటకాల భయం వల్ల చీకటి పడితే అత్యవసర పనులున్నా బయటకు రాలేకపోయేవాళ్లం. ఇప్పుడు పూర్తిగా వీధిలైట్లు ఏర్పాటు చేశారు. భయం పోయింది.

– భవాని, వరాహగిరికాలనీ-2

గత ప్రభుత్వం చొరవతో..

చాలాకాలంగా మా ప్రాంతంలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడ్డాం. అధికారులకు తెలియజేశాం. కానీ సరిగ్గా స్పందించలేదు. గత ప్రభుత్వంలో కార్పొరేటర్ కంపా హనోకు ప్రత్యేక చొరవతో కొన్ని పోల్స్ ఏర్పాటు చేసి లైట్లు కొన్ని వేశారు. ఇంతలో ఎన్నికలు రావడంతో పూర్తి స్థాయిలో లైట్స్ అమర్చలేదు. దీని వల్ల కూడా ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు పూర్తిగా అన్ని పోల్స్‌పై స్ట్రీట్‌లైట్స్ ఏర్పాటు చేయడంతో చీకట్లు తొలగాయి.

– విక్టోరియా, వరాహగిరికాలనీ-2

ఆకతాయిలకు చెక్

వీధిలైట్లు సరిగ్గా లేక మా కాలనీలలో చీకటిపడితే భయమేసేది. రాత్రి వేళల్లో ఆకతాయిలు మద్యం సేవించడం, దొంగతనాలు వంటివి జరిగేవి. రాత్రి వేళల్లో ఇళ్లకు చేరుకునేవారికి చాలా భయమేసేది. గత ఎన్నికలకు ముందు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లాం. ఆయన వెంటనే స్పందించారు. ఇప్పటికి మా కోరిక నెరవేరింది. కార్పొరేటర్, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు.

– ఎ. సుధీర్‌శర్మ, అర్చకులు, అన్నపూర్ణసహిత కాశీ విశ్వేశ్వరాలయం

కృత్రిమ మేధస్సుపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న హెచ్‌ఆర్‌డీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఎస్.ఠాగూర్

సీతంపేట: నేషనల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం ' మానవ వనరుల వినియోగం- అభివృద్ధిలో కృత్రిమ మేధస్సు పాత్ర'పై సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా హెచ్‌ఆర్‌డీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఎస్.ఠాగూర్ మాట్లాడుతూ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు కృత్రిమ మేధస్సు గురించి ఎప్పటిక ప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. చాప్టర్ ప్రెసిడెంట్ కె.వి.రావు మాట్లాడుతూ సంస్థలు కూడా ఉద్యోగులు నైపుణ్యం పెంపొందించుకునేలా సహకారం అందిస్తున్నాయని తెలిపారు. పలు సం స్థల మానవ వనరుల ప్రతినిధులు, విశ్వవిద్యాల యాల ఆచార్యులు తమ అభిప్రాయాలను వెల్లడిం చారు. సంస్థ కార్యదర్శి వి.భాస్కర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ సాంబశివరావు, భగవతిరావు, కృష్ణకు మార్, ఎస్.సుధాకర్, నాగార్జున పాల్గొన్నారు.

నేడు వైభవుడికి సుప్రభాత సేవ


వైభవ వేంకటేశ్వరస్వామి

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీ ఓస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వరస్వామికి శనివారం సుప్రభాత సేవ నిర్వహి స్తామని ఆలయ కార్యనిర్వహ ణాధికారి బి.ప్రసాద్ తెలి పారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల నిర్వహించి సుప్ర భాతం చదివి వినిపిస్తారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేస్తారు. 7.30 గం టలకు బాలభోగం, 9.30 గంటలకు భక్తుల సమక్షం లో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి, 10గంటలకు సామూహిక విష్ణు సహస్రనామా ర్చన, 11.30 గంటలకు రాజభోగనివేదన ఉంటుం ది. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు నక్షత్ర హారతి, కర్పూర హారతి, కూష్మాండ హారతి, కుంభ హారతి ఇస్తారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిట


క్రయ విక్రయదారులతో కిటకిట లాడుతున్న అక్కయ్యపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

సీతంపేట: ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతుండడంతో పాత రేట్లతో ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి శుక్ర వారం క్రయ విక్రయ దారులు సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం వద్ద బారులు దీరారు. దీంతో అక్క య్యపాలెం మెయిన్‌రోడ్‌లోని ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడింది. శనివారం నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు కానుండ డంతో స్థలాలు, అపార్టుమెంట్ ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారితో రద్దీ నెలకొంది. ద్వారకాన గర్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 10 నుంచి 15 శాతం వరకు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు కొంత వరకైనా తగ్గుతాయని క్రయ విక్రయాలు జోరందుకున్నాయి. రాత్రి ఏడు గంటల వరకు కార్యాలయ సిబ్బంది పని చేసి కార్యాలయానికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు.

మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి తదితరులు

సీతంపేట: మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి అన్నారు. క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మార్చి 7న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను శుక్రవారం ద్వారకానగర్ పౌరగ్రంథాల యంలో ఈవెంట్ ఆర్గనైజర్ ఎం.ఉషారాణి, మను చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి మనుపల్ల, భీమరశెట్టి మాధురి, అల్మా, ఝాన్సీరాణి, కుష్బూ తదితరు లతో కలిసి రమణకుమారి పోస్టర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భం గా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహి ళలను స్ఫూర్తిదాయక అవార్డులతో సత్కరిస్తామని తెలిపారు. డ్యాన్సింగ్‌క్వీన్, రెట్రో క్వీన్ పోటీలు, తంబోలా వంటి ఫన్‌గేమ్స్ ఉంటాయని తెలిపారు. అన్ని రంగాల మహిళలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 7842227101 నంబరులో సంప్రదించాలని కోరారు.

సత్యసాయి ప్రేమసదన్ మందిర్ ప్రారంభం


ప్రేమసదన్‌ను ప్రారంభిస్తున్న రత్నాకర్ తదితరులు

ఎంవీపీకాలనీ: శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పునరు ద్ధరించిన శ్రీ సత్యసాయి ప్రేమసదన్ మందిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఎంవీపీ కాలనీ సెక్టార్-8లో శ్రీ సత్యసాయి విద్యావిహార్ ప్రాం గణంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, ఆర్.హిమవాహిని రత్నాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మందిరాన్ని ప్రారంభించారు. తొలుత వారికి శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు శ్లోకాల పఠనంతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవా లలో భాగంగా 40 సంవత్సరాల అంకిత సేవలను స్మరించుకుంటూ ప్రేమసదన్ మందిర్ శిలాఫల కాన్ని, శ్రీ సత్యసాయి బాబా సింహాసనాశనంతో కూడిన చిత్రాన్ని ఆవిష్కరించారు. తర్వాత శ్రీ సత్యసాయి నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో పాటు 54 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు, జ్యూట్ బ్యాగ్ తయారీ కిట్లు, బ్యూటీషియన్ కిట్లు, సబ్బులు, ఎంబ్రాయిడరీ తదితర కిట్లు అందజే శారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దైవ స్వరూపమన్నారు. వయస్సు నిమిత్తం లేకుండా ఆయన ఎల్లవేళలా ప్రజలను సేవా మార్గం వైపు నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు ఎస్.కోటే శ్వరరావు, ఎస్‌జీ చలం, ఆర్.లక్ష్మణరావు, పీఆర్ ఎస్ఎన్ నాయుడు, డీవీవీ సీతారామరాజు, శ్రీ సత్యసాయి బాబా భక్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శేష జీవితం ఆనందంగా గడపాలి


ఉద్యోగ విరమణ పొందిన వారితో అదనపు కమిషనర్ రమణమూర్తి తదితరులు

అల్లిపురం: జీవీఎంసీలో సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని జీవీఎంసీ అద నపు కమిషనర్ డీవీ రమణమూర్తి అన్నారు. సం స్థలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన 11 మంది జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులను ఆయన సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారు సుదీర్ఘ కాలం ఎన్నో సేవలందించారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగు లకు ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము రూ.67,05,732 అందించారు. ఈ కార్యక్రమంలో జోన్-1 జోనల్ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, యూసీడీ పీడీ పీఎం సత్యవేణి, పర్యవేక్షక ఇంజినీర్లు శాంసన్ రాజు, సంపత్‌కుమార్, గోవిందరాజులు, కార్యనిర్వాహక ఇం జినీర్లు లక్ష్మోజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనా యుడు, సూపరింటెండెంట్లు రియాజ్, వి.సన్యాసి రావు, మణిభూషణ్, హెన్నా, తేజవతి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు అనిల్‌కుమార్, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కర్ణాటక గాత్ర కచేరి


కీర్తనలు ఆలపిస్తున్న గాయని నాగజగదీశ్వరి

సీతంపేట: అక్కయ్యపాలెంలోని శ్రీలలితాపీఠంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కర్ణాటక గాత్ర కచేరి అలరించింది. గాయని వి.నాగ జగదీశ్వరి ఆలపించిన అన్నమయ్య, త్యాగరాజ, ముత్తుస్వామి, మునిపల్లి కీర్తనలు ప్రేక్షకులను రం జింపజేశాయి. వాతాపి గణపతిం భజే, వాసుదేవ యని, మాయాయేత, పరాకేల సరస్వతి, నారద గాన, మామవ సదా, తిల్లానా కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వయోలిన్‌పై శ్రీరామ్ శ్రీనివాస్, మృదంగంపై తాలాడ చైతన్య వాయిద్య సహకారం అందించారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ కళా కారులను సత్కరించారు.

నడక పోటీలు రేపు

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ క్లబ్ వార్షికో త్సవం సందర్భంగా ఈనెల 2వ తేదీన వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడక పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు సనపల భానుప్రకాష్ ఒక ప్రకట నలో తెలిపారు. వాకర్ త్రిపుర సుందరరావు జ్ఞాప కార్థం ఆరోజు ఉదయం 7 గంటలకు వాకర్స్ పార్కులో పోటీలు నిర్వహిస్తామన్నారు. 35-50 ఏళ్లు, 51-60, 61-70, 71 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేక విభాగాలుగా పోటీలు ఉంటా యన్నారు. వివరాలకు 7659804633, 9491292369 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ


క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమ హాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. పూజలో పాల్గొన దలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించ నున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

నేడు కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన..

కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు.

ఏటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తి అరెస్ట్


మాట్లాడుతున్న క్రైం ఏడీసీపీ మోహనరావు

మద్రిపాలెం: మద్యం మత్తులో ఏటీఎంలో నగదు అపహరించడానికి యత్నించిన వ్యక్తిని కంచర పాలెం క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో క్రైం ఏడీసీపీ మోహన రావు, ఏసీపీ లక్ష్మణరావు వివరాలు వెల్లడించారు. 50వ వార్డు మాధవధార ప్రధానరహదారిలోని ఎస్‌బీఐ ఏటీఎంలో గురువారం వేకువ జామున మాధవధార ప్రాంతానికి చెందిన పైడి సంతోష్ నగదు చోరీ చేయడానికి ప్రయత్నించాడు. ఏటీఎం మెషీన్ డోర్ తెరిచే క్రమంలో ముంబయ్‌లోని ప్రధాన కార్యాలయానికి సందేశం వెళ్లడంతో వారు వెంటనే నగర సీపీ శంఖబ్రత బాగ్చికి సమాచారం ఇచ్చారు. వెంటనే సీపీ కంచరపాలెం క్రైం పోలీసు లను అప్రమత్తం చేశారు. దీంతో క్రైం ఏసీపీ లక్ష్మణ రావు, సీఐ శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే నిందితుడు సంతోష్‌కుమార్ అక్కడ నుంచి పరారయ్యాడు. సీసీ ఫుటేజ్ ఆధారం గా విచారణ చేపట్టి 24 గంటల వ్యవధిలోనే అతడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా సంతోష్ కుమార్‌పై ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేష న్‌లో చోరీ కేసు ఉన్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని వారు అభినందించారు. సమావేశంలో సీఐ ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఐలు సూర్యనారాయణ,సుదర్శనరావు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు


నక్కవానిపాలెంలోని వైఎస్సార్, ఇందిరాగాంధీ విగ్రహాలకు వేసిన ముసుగులు


సత్యం జంక్షన్‌లోని ఫ్లెక్సీలను క్రేన్‌తో తొలగిస్తున్న సిబ్బంది

సీతమ్మధార: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో జీవీఎంసీ జోన్-3 సిబ్బంది అప్రమత్తమయ్యారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం 24వ వార్డు నక్కవానిపాలెం లోని పార్కులో వైఎస్సార్, ఇందిరాగాంధీ విగ్ర హాలకు ముసుగులు వేశారు. అలాగే సత్యం జంక్ష న్‌లోని ఫ్లెక్సీలను క్రేన్‌తో తొలగించారు.

స్పీకర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి


సమావేశంలో పాల్గొన్న గిరిజన సంఘాల నాయకులు

ఎంవీపీకాలనీ: స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాం డ్ చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం విఘాతంగా ఉందంటూ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలను సంఘం నాయకులు తప్పుబట్టారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో పలు గిరిజన సంఘాలతో శుక్రవారం ఎంవీపీ కాల నీలోని గిరిజన భవన్‌లో రౌంటే బుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ 1/70 చట్టం గిరిజనులకు రక్షణగా ఉందన్నారు. దశాబ్దాలుగా గిరిజన ప్రాంతాలు, సంపదను కాపాడటంలో ఈ చట్టం పాత్ర కీలకమ న్నారు. ఇలాంటి చట్టాన్ని తొలగించ డమో, సవరించడమో చేస్తే ఏజెన్సీ ప్రాంతా లతో పాటు గిరిజనుల రక్షణ ప్రశ్నార్థమవుతుం దన్నారు. ఈ నేపథ్యం లో అయ్యన్నపాత్రుడి వ్యాఖ్యలను ఖండిస్తు న్నట్లు పేర్కొన్నారు. 1/70 చట్టం రద్దు నిర్ణ యంతో గిరిజన సంప దను కార్పొరేట్ శక్తు లకు అప్పగించాలని చూస్తే ఊరుకునేది లేద న్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘాల సీనియర్ నాయకులు కిముడు రామారావు, బాకా సత్యారావు, ఓలేసి రామలింగం, ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు ఎం.ప్రసాద్, కె.ప్రసాద్, ఎస్.శోభన్, ఎస్. బాలగంగాధర్ తిలక్, తౌడయ్య, రమణమూర్తి, కోటేశ్వరరావు, కిల్లో సురేంద్ర తదితరులు పాల్గొ న్నారు.